# 25

# వారసత్వ ముగింపు

## ఇశ్రాయేలు రాజైన జకర్యా

## (2 రాజులు 15:8-12)

యెహోయాషు కుమారుడైన యరొబాము II తండ్రి తరువాత సింహాసనాన్ని అధిష్టించాడు. అప్పుడు మనం యెహూ తరువాత నాల్గవ వంశమైన యరొబాము కుమారుడైన జకర్యా[1] యొద్దకు వస్తాము.

> యూదారాజైన అజర్యా ఏలుబడిలో ముప్పది యెనిమిదవ సంవత్సరమందు యరొబము కుమారుడైన జెకర్యా షోమ్రోనులో ఇశ్రాయేలు వారిని ఆరు నెలలు ఏలెను. ఇతడు ఇశ్రాయేలు వారు పాపము చేయుటకు కారకుడగు నెబాతు కుమారుడైన యెరొబాము చేసిన పాపములను విడువక అనుసరించుచు, తన పితురులు చేసినట్లుగా తానును యెహోవా దృష్టికి చెడుతనము జరిగించెను. యాబేషు కుమారుడైన షల్లూము అతని మీద కుట్ర చేసి జనులు చూచుచుండగా అతని మీద పడి అతనిని చంపి అతనికి మారుగా రాజాయెను. జకర్యా చేసిన కార్యములను గూర్చి ఇశ్రాయేలు రాజుల గ్రంథమందు వ్రాయబడియున్నది. నీ కుమారులు నాలుగవ తరమువరకు ఇశ్రాయేలు సింహాసనము మీద ఆసీనులైయుందురని యెహోవా యెహుతో సెలవిచ్చిన మాట చొప్పున ఇది జరిగెను (2 రాజులు 15:9–12).

బైబిలు చరిత్రకారుడు జకర్యాను గూర్చి చాలా తక్కువగా చెప్పాడు. ఈ రాజు చెడుతనము జరిగించాడు: ఇతడు బంగారు దూడల ఆరాధనను వ్యాప్తిచేశాడు. అతడు కేవలం ఆరు నెలలు మాత్రమే పరిపాలించి, బహిరంగంగా రాజకీయ హత్య గావింపబడ్డాడు. కేవలం జకర్యాలో గుర్తింపదగిన సంగతేమంటే అతడు యెహు వంశస్థుడు – యెహూ క్రమములో ఇతడు నాలుగవ తరమువాడు. మరియు ఇశ్రాయేలుపై పరిపాలించాల్సిన వారిలో చివరివాడు. ఇతనితో యెహూ వంశము అంతమైపొయింది.

అనేక విధాలుగా ప్రజలు "వారసులు లేకుండ" అంతరించినపొతారు. ఒక రైలో, బస్సో చేరవలసిన చివరి మజిలికి వచ్చినప్పుడు, ముందుకు కొనసాగటానికి అవకాశం లేదు కాబట్టి – అవి అంతటితో ఆగిపోతాయి – వాటి కొనసాగింపు అంతమయింది. అలాగే ప్రజలు నేడు, ఎటు వెళ్లుటకు ఏవైపు తిరుగుటకు స్థలము లేనప్పుడు, లేక వారు ఏ సాధ్యతలను, ప్రత్యమ్నాయాలను కనుగొనలేనప్పుడు "వారు వరుస చివరలోనికి వస్తారు." ఒక పనివాడు తనకు తెలిసిన అన్ని విధాలుగా ఒక పనిని నెరవేర్చుటకు ప్రయత్నిస్తాడు, చివరికతడు తను తప్పిపోయినందుకు విసుగు చెంది, పని పూర్తిచేయుటకు అవసరమైన ఏవిధమైన ఆలోచనను ఆలోచించలేక వరుస చివరకు వస్తాడు.

ఆత్మీయంగా నీవు వరుస చివరికి వచ్చావా? నీవు దేవుని సంతోషపెట్టుటకు ప్రయత్నించావు కాని తప్పిపోయావని అనుకొంటున్నావా? నీతిగా జీవించుటకు ఎంతగట్టిగా ప్రయత్నించినప్పటికి, నీవు కేవలం తప్పిపోయినట్లు నీకు కనిపిస్తుందా? శుభవార్త ఏమంటే,

దేవుని కృపనుబట్టి నీవెంతకాలము జీవిస్తావో అంతకాలం నీవు దేవుని ద్వారా రక్షింపబడే అవకాశం ఎప్పుడూ ఉంటుంది! నీవు ఎంత తరచుగా ప్రయత్నించి తప్పిపోయావనేది అనవసరం, ఆయన కనికరం కలవాడు కాబట్టి నీవు ఆయన చిత్తాన్ని మాత్రమే నెరవేర్చేటట్లయితే, ఆయన నిన్ను చేర్చుకొని రక్షిస్తాడు!

ఆత్మీయ దృక్పథం నుండి చూస్తే, మరణమే నిజమైన "వరుస అంతము" నీవు మరణించిన తరువాత మారుమనస్సు పొందే అవకాశం లేదు; అప్పుడు నీవు కేవలం ఎదురు చూడవలసినది తీర్పుకొరకు మాత్రమే (హెబ్రీయులకు 9:27)! సిద్ధపడకుండ నీవు అంతమునకు వచ్చుటకు కోరుకొనవద్దు!

---

సూచన

[1]ఉత్తర రాజ్యముపై జకర్యా పద్నాలుగవ రాజు. అతని కొద్దిపాటి పాలన క్రీ.పూ. 753లో అయి ఉంటుంది.